కూకట్‌పల్లి రంగధాముని(ఐడీఎల్) చెరువుగట్టుపైన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, కార్పొరేటర్లు

పూలను పూజించే గొప్ప సంస్కృతి మనది

ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ ■ ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

కేపీహెచ్‌బీ కాలనీ/బాలానగర్/అల్లాపూర్/దుండిగల్/అల్లాపూర్, అక్టోబర్ 10: ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ సంస్కృతి అని ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కుర్మయ్యగారి నవీన్‌కుమార్ అన్నారు. గురువారం కూకట్‌పల్లి రంగధాముని (ఐడీఎల్) చెరువుగట్టుపై బతుకమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకలకు ముఖ్య అతిథులుగా వారు హాజరయ్యారు. మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, పగుడాల శిరీష, అవుల రవీందర్‌రెడ్డి, సబీహాబేగం, మహేందర్, మాజీ కార్పొరేటర్‌లు పగుడాల బాబూరావు, తూము శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ ప్రజలదని.. ఆడపడచులంతా కలిసిమెలిసి వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ పోరాటం వల్లే బతుకమ్మ పండుగ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిందన్నారు. అందమైన బతుకమ్మలను పేర్చిన వారందరికీ అభినందనలు తెలిపారు.

– కూకట్‌పల్లి పరిసర ప్రాంతాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా సాగాయి. కూకట్‌పల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయం, రామాలయం, కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్ బతుకమ్మకుంట, సర్దార్‌పటేల్‌నగర్, వసంతనగర్, శ్రీలాపార్కు ఫ్రైడ్, బాలాజీనగర్ కాలనీ, మూసాపేట, గోపాల్‌నగర్, రేంబోవిస్తా అపార్ట్‌మెంట్లలో, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి నియోజకవర్గాల్లో బతుకమ్మ పండుగ వేడుకలు సందడిగా సాగాయి. సద్దుల బతుకమ్మ వేడుకల సందర్భంగా తీరొక్క పూలతో అందంగా బతుకమ్మలను పేర్చారు. రంగురంగు పూలతో పేర్చిన బతుకమ్మలు అందరినీ ఆకట్టుకున్నాయి. శ్రీరామరామ రామ ఉయ్యాలో.. జయరామరామ రామ ఉయ్యాలో అంటూ ఆటాపాటలతో ఆడపడచులు సందడి చేశారు. పాటకు చప్పుళ్లను చేర్చి కాళ్లను లయబద్ధంగా కదుపుతూ ఆడిన బతుకమ్మ ఆటలు సందడిగా మారాయి. బతుకమ్మలను చెరువుగట్టుకు ఊరేగింపుగా తీసుకెళ్లి చెరువుగట్టుపై మరలా ఒకసారి బతుకమ్మ ఆటను ఆడారు. బతుకమ్మలతో పాటు గౌరమ్మలను చెరువులో నిమజ్జనం చేసి ప్రసాదాలను ఇచ్చిపుచ్చుకున్నారు. పోయిరా గౌరమ్మా పోయిరావమ్మా.. మళ్లొచ్చే యేడాది తిరిగిరావమ్మా అంటూ పాటపాడుతూ గౌరమ్మను, బతుకమ్మను పుట్టింటికి సాగనంపారు.

అల్లాపూర్: అల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీవికానందనగర్ ప్రధాన కూడలి వద్ద జరిగిన బతుకమ్మ వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ సబీహాబేగం మహిళలకుతో కలిసి ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు

దుండిగల్ : మున్సిపాలిటీ పరిధిలోని శంభీపూర్‌లో ...

కూకట్‌పల్లిలో బతుకమ్మ వేడుకల్లో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి

గచ్చిబౌలి టీఎన్‌జీవో ఆధ్వర్యంలో...

దుండిగల్ : నిజాంపేట్ కార్పొరేషన్,కొలన్ రాఘవరెడ్డి గార్డెన్స్‌లో బతుకమ్మ ఆడుతున్న మేయర్ కొలన్‌నీలాగోపాల్‌రెడ్డి, మహిళలు

దుండిగల్ : నిజాంపేట్ కార్పొరేషన్,కొలన్ రాఘవరెడ్డి గార్డెన్స్‌లో బతుకమ్మ ఆడుతున్న మేయర్ కొలన్‌నీలాగోపాల్‌రెడ్డి, మహిళలు

కూకట్‌పల్లిలోని తన నివాసంలో సద్దుల బతుకమ్మతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, లక్ష్మీబాయి

బాలాజీనగర్‌లో కార్పొరేటర్ పగుడాల శిరీషాబాబురావు

బాలానగర్‌లో ..

దుండిగల్ : నిజాంపేట్‌లో బతుకమ్మకు ప్రత్యేక పూజలు చేస్తున్న కార్పొరేటర్ కొలన్ తేజాశ్రీనివాస్‌రెడ్డి

దుండిగల్ : మున్సిపాలిటీ పరిధిలోని శంభీపూర్‌లో ..

కేపీహెచ్‌బీ కాలనీ : సద్దుల బతుకమ్మ వేడుకలో బీజేపీ రాష్ట్ర నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు, కుటుంబ సభ్యులు

కేపీహెచ్‌బీ కాలనీ శ్రీలాపార్కు ఫ్రైడ్‌లో...

దుండిగల్:జీడిమెట్ల డివిజన్ బ్యాంకుకాలనీలో ...

బాలానగర్ : ఓల్డ్‌బోయిన్‌పల్లిలో...

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

దుండిగల్,అక్టోబర్10:సీఎం సహాయనిధి పేదలకు వరమని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఎస్.ధన్‌రాజుయాదవ్ అన్నారు.నిజాంపేట్‌లోని ఆయన కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు మంజూరైన రూ.48వేలు, రూ.17,500 సీఎం సహాయనిధి చెక్కులను కార్పొరేటర్ బాలాజీ నాయక్‌తో కలిసి అందజేశారు. కార్యక్రమంలో 11వ డివిజన్ కార్పొరేటర్ రవికిరణ్,14వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొబ్బా శ్రీను,ప్రవీణ్,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

మాదాపూర్, అక్టోబర్ 10: మాదాపూర్ డివిజన్ పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్‌ప్లాట్స్ శంకర్ యాదవ్ పార్కులో చేపట్టిన అభివృద్ధి పనులను స్థానిక పార్టీ నాయకులతో కలిసి గురువారం ఆయన పరిశీలించి మాట్లాడారు. నాయకులు మన్నెపల్లి సాంబశివరావు, లక్ష్మీ, శ్రీనివాస్, ప్రసాద్, పితాని శ్రీనివాస్ ఉన్నారు.

రౌడీషీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలి

బాలానగర్, అక్టోబర్ 10: రౌడీ షీటర్లు తమ పాత పద్ధతులకు స్వస్తి పలికి సత్ప్రవర్తన కలిగి ఉండాలని బాలానగర్ సీఐ నర్సింహా రాజు సూచించారు. గురువారం బాలానగర్ పీఎస్ పరిధిలో రౌడీ షీటర్లుగా నమోదై ఉన్న వారిని పోలీస్‌స్టేషన్‌ను పిలిచి వారితో ఆయన మాట్లాడారు. రౌడీ షీటర్ల వ్యవహార శైలిలో మార్పులు తెచ్చుకొని నేరాలకు పాల్పడకుండా ఉండాలని సూచించారు.

ఆహ్లాదకరంగా పార్కుల అభివృద్ధి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 10 : కాలనీలు, బస్తీలలోని ఖాళీ ప్రదేశాలను ఆహ్లాదకరమైన పార్కులుగా తీర్చిదిద్దడం జరిగిందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం బాలాజీనగర్ కాలనీలో ఫ్రీడమ్ ఆయిల్ సంస్థ సహకారంతో అభివృద్ధి చేస్తున్న పార్కు పనులను ఎమ్మెల్యే కృష్ణారావు, ఫ్రీడం ఆయిల్ సంస్థ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, జీహెచ్ఎంసీ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీలో ప్రజల అవసరాల కోసం ఆహ్లాదకరమైన పార్కును తీర్చిదిద్దడం జరిగిందన్నారు. పనులు పూర్తి కాగానే... ప్రారంభించడం జరుతుగుతుందన్నారు. బాలాజీనగర్ కాలనీలో ప్రజల కోసం పార్కును అభివృద్ధి చేసిన ఫ్రీడం ఆయిల్ సంస్థను అభినందించాడు.కార్యక్రమంలో డీఈ శ్రీదేవి, ఏఈ శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, స్థానిక నేతలు ప్రభాకర్ గౌడ్, వెంకట్‌రావు, యెట్టయ్య, అంజిరెడ్డి, ప్రభు, సుభాష్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, ఆరోగ్య రెడ్డి, రమణ, తిమ్మారెడ్డి, బొట్టు విష్ణు, ఉదయ్ తదితరులు ఉన్నారు.

బాలాజీనగర్ కాలనీలో పార్కు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ బాబురావు, డీఈ శ్రీదేవి, ఏఈ శ్రీనివాస్ తదితరులు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ...

కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాలానగర్ డివిజన్ రాజు కాలనీకి చెందిన కె.అమృతకు రూ.1.10లక్షల సీఎం రిలీఫ్‌ఫండ్ ఎల్ఓసీ చెక్కును ఎమ్మెల్యే కృష్ణారావు అందజేశారు. కార్యక్రమంలో స్తానిక నేతలు ఉన్నారు.

ఆయుర్వేదంతో సంపూర్ణ ఆరోగ్యం

ఆయుర్వేదంతో సంపూర్ణ ఆరోగ్య వంతులుగా జీవించవచ్చని సినీ నటి, యాంకర్ సుమ కనకాల అన్నారు. గురువారం కేపీహెచ్‌బీ కాలనీ మొదటి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీప్రథమ ఆయుర్వేద వైద్యశాలను సినీనటి సుమ కనకాల, వైద్యశాల వ్యవస్థాపకురాలు బీశెట్టి శాంతిలు ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఫొటోలు, సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు. కార్యక్రమంలో వైద్యశాల డాక్టర్లు, సిబ్బంది ఉన్నారు. *–కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబర్ 10*

ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు వసూలు

బోర్డు తిప్పేసిన సాఫ్ట్‌వేర్ కంపెనీ

మాదాపూర్, అక్టోబర్ 10: నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని ఎరవేసి వారి వద్ద నుంచి లక్షల రూపాయలు వసూలు చేసిన ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీ బోర్డు తిప్పేసింది. ఈ ఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు, బాధితులు తెలిపిన ప్రకారం..మాదాపూర్‌లోని కావూరిహిల్స్‌లోని విని చాంబర్స్ 4వ అంతస్తులో ఉన్న సినార్జి యూనివర్సల్ కంపెనీ నిర్వాహకులు నిరుద్యోగులను లక్ష్యంగా చేసుకొని ఉద్యోగాలు ఇప్పిస్తామంటు వారి వద్ద నుంచి రూ.3లక్షల వరకు వసూలు చేసింది. ఉద్యోగులకు ఆఫర్ లెటర్ అందజేసి వర్క్‌ఫ్రం హోం అని చెప్పి నెలలు గడిచినా వారికి జీతాలు ఇవ్వకుండా కాలాయాపన చేయడంతో ఉద్యోగులు కంపెనీ యాజమాన్యాన్ని నిలదీసింది. దీంతో కంపెనీ యాజమాన్యం మా కంపెనీకి ప్రస్తుతం ఎటువంటి ప్రాజెక్టులు లేవని ఉద్యోగులకు తెలిపారు. కొన్ని రోజల తరువాత కంపెనీ యాజమాన్యం కార్యాలయానికి రాకపోవడంతో దీంతో మోసపోయానని తెలుసుకున్న బాధితులు మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసును ఈఓడబ్ల్యూకు అప్పగించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యాబుద్ధులు సమకూర్చే దైవం సరస్వతీదేవి



వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్,కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ తదితరులు

దుండిగల్, అక్టోబర్10: గాజులరామారం సర్కిల్, సూరారం డివిజన్ పరిధిలోని మార్కండేయనగర్‌లో నిర్వహించిన దుర్గాదేవి నవరాత్రి వేడుకలకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు భక్తులకు సరస్వతీదేవిగా దర్శమిచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యాబుద్ధులు నేర్పుతూ మనలోని అజ్ఞానాన్ని తొలగించే దైవం సరస్వతి అమ్మవారని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా చింతల్ డివిజన్‌లోని హనుమాన్ దేవాలయం, ఎన్ఎల్‌బీనగర్, పద్మశాలీబస్తీ, వల్లభాయ్‌పటేల్‌నగర్, వివేకానందనగర్ బస్తీల్లో జరిగిన వేడుకల్లోనూ ఎమ్మెల్యే వివేకానంద్ పాల్గొన్నారు.

– నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, నిజాంపేట్‌లోని శ్రీకనకదుర్గ అమ్మవారిని సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి(కేఎస్ఆర్) దర్శించుకొని పూజలు చేశారు.

మూసాపేట హెచ్‌పీ రోడ్డులోని దుర్గాదేవి మండపం వద్ద పూజలు చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ శ్రావణ్‌కుమార్. – మూసాపేట

ఏపీలోని విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీ కనకదుర్గ అమ్మవారిని గురువారం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు దర్శించుకుని పూజలు నిర్వహించారు. వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. కార్యక్రమంలో బౌరంపేట్ పీఎసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్‌రెడ్డి,నాయకులు భాస్కర్‌రెడ్డి,పోలీస్ గోవింద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. *– దుండిగల్, అక్టోబర్ 10*

గోల్డెన్ టులిప్ ఎస్టేట్ కొండాపూర్ వరసిద్ధి వినాయక దేవాలయంలో జరిగిన దుర్గామాత పూజలో పాల్గొన్న భక్తులు

బల్కంపేట ఎల్లమ్మతల్లికి నిమ్మకాయలతో అలంరించి అమ్మవారిని దర్శించుకున్న ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ దంపతులు. – బాలానగర్

పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ సచివాయలంలోని తన కార్యాలయంలో దుర్గాదేవికి పూజలు చేశారు. అనంతరం వేద పండితులు ఆయనకు వేద ఆశీర్వచనం అందించారు. *– మియాపూర్, అక్టోబర్ 10*

హైదర్‌నగర్ డివిజన్ సెవెన్ హిల్స్ దేవాయలంలో దుర్గాదేవికి పూజలు చేస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు తదితరులు *– మియాపూర్, అక్టోబర్ 10*



గచ్చిబౌలి– జీపీఆర్ఏ క్వార్టర్స్‌లోని శ్రీరాజరాజేశ్వరి చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో దుర్గామాతగా దర్శనమిచ్చిన రాజేశ్వరిమాత



కేపీహెచ్‌బీ కాలనీ: కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లో కనకదుర్గా దేవాలయంలో పూజలు చేస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ బైరెడ్డి గోపాల్ రెడ్డి, రాధికరెడ్డి దంపతులు, కమిటీ సభ్యులు.



కేపీహెచ్‌బీ కాలనీ: కేపీహెచ్‌బీ కాలనీలో దుర్గామాత మండపంలో పూజలో ఎమ్మెల్యే కృష్ణారావు, వలవల నాయుడు, తదితరులు

అల్లాపూర్:మోతీనగర్ పరిధి శ్రీశృంగేరి శంకర మంఠంలో దుర్గదేవి అలంకరణలో సింహవానంపై అమ్మవారు



శేరిలింగంపల్లి: శ్రీదుర్గాదేవి అలంకరణలో కొండాపూర్ శ్రీకట్టమైసమ్మ అమ్మవారు

మూసాపేటలో దుర్గాదేవి అలంకరణలో శ్రీరేణుక ఎల్లమ్మ – మూసాపేట

PUBLIC NOTICE

This is to inform the general public that **Suryanarayana Reddy Pulagam** is owner of H.No. 5-85/30/B, land admeasuring 900 Sq.yds., Plot No. 30/B in Survey No. 5/3, situated at Raidurg Panmaktha Village, Serilingampally Mandal, Ranga Reddy District who acquired the same vide Registered Release Deed No. 17785/2024, Dated 30-09-2024. The Original Link Document Registered Sale Deed No. 23743/2006, Dated 16-11-2006 is lost.

Whosoever has found the above mentioned Original Document and whoever has got any claims or rights over the above mentioned property. Please Contact: J.Sivanesan, Advocate, Contact No. 9393099915 within 10 days from date of publication of this notice.